RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి205 పేజీలు 04ఆదివారం11 జనవరి2026



# గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకుంటాం

మన సాక్షి గొంతుక డెస్క్ గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి హెచ్చరించారు. చైనా, రష్యాలను నిరోధించాలంటే గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకోవాల్సిందేనని పేర్కొన్నారు.గ్రీన్‌ల్యాండ్‌కి నచ్చినా, నచ్చకపోయినా తాము స్వాధీనం చేసుకుని తీరతామని స్పష్టం చేశారు. లేకుంటే భవిష్యత్తులో రష్యా లేదా చైనా గ్రీన్‌ల్యాండ్‌ని స్వాధీనం చేసుకునే అవకాశం ఉందని అన్నారు. రష్యా, చైనాలు అమెరికాకు పొరుగుదేశాలుగా ఉండకూడదని అన్నారు. 1951 ఒప్పందం ప్రకారం.. ఆ ద్వీపంలో ఇప్పటికే సైనిక స్థావరం ఉన్నప్పటికీ, అమెరికా గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకోవాల్సిందేనని అన్నారు. ఇటువంటి ఒప్పందాలు ఆ దేశ రక్షణకు హామీ ఇవ్వబోవని అన్నారు.

# నీటి కొట్లాలతో నష్టపోయేది తెలుగు ప్రజలే

మన సాక్షి గొంతుక డెస్క్ నీటి విషయంలో గొడవలు పడితే నష్టపోయేది తెలుగు ప్రజలేనని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు.రెండు తెలుగురాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో సీఎం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రాయలసీమకు నీరందించామనటానికి పట్టిసీమ ప్రత్యక్ష ఉదాహరణ అని గుర్తుచేశారు.






# నేను డాక్టర్‌ను కాదు కానీ సోషల్ డాక్టర్‌ను

మన సాక్షి గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని యువ కార్డియాలజిస్టులను ఉద్దేశించి మాట్లాడారు. 'నేను మెడికల్ డాక్టర్ కాదుడ కానీ సోషల్ డాక్టర్‌ను' అంటూ ఆయన ప్రారంభించారు.భారత్‌తో పాటు ఆగ్నేయాసియా దేశాల నుంచి 500 మందికి పైగా యువ కార్డియాలజిస్టులు హైదరాబాద్‌కు రావడం గర్వకారణమని అన్నారు. డాక్టర్ల వృత్తిలో నిరంతరం నేర్చుకోవడం అత్యంత కీలకం అని రేవంత్ రెడ్డి సూచించారు. కొత్త జ్ఞానం, నైపుణ్యాలను నిర్లక్ష్యం చేస్తే కెరీర్ అంతమైనట్లేనని స్పష్టం చేశారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా, హెల్త్‌కేర్ రంగాల ఆవిష్కరణలకు హబ్‌గా హైదరాబాద్ వేగంగా ఎదుగుతోందని ఆయన గుర్తుచేశారు.డాక్టర్లు సమాజంలో ప్రత్యేక స్థానం కలిగి ఉన్నారని, ప్రాణాలను కాపాడే దేవతలుగా ప్రజలు వారిని నమ్ముతారని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, మెరుగైన హెల్త్ పాలసీల కోసం వైద్యులతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతికతలతో ఆరోగ్యరంగం వేగంగా మారుతున్న నేపథ్యంలో, డాక్టర్లు టెక్నాలజీతో పాటు మానవత్వాన్ని కూడా మర్చిపోవద్దని ఆయన పిలుపునిచ్చారు

# అల్మాంట్ కిడ్ సిరప్ వాడొద్దు

మన సాక్షి గొంతుక డెస్క్ పిల్లల కోసం వినియోగించే అల్మాంట్-కిడ్ సిరప్లో మోతాదుకు మించి ప్రమాదకర రసాయనాలు (ఇథిలీన్ గ్లైకాల్) ఉన్నట్టు గుర్తించామనీ, ఆ సిరప్ను వాడొద్దని తెలంగాణ ఔషధ నియంత్రణ మండలి (డీసీఏ) డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం ప్రజలకు సూచించారు.శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. బీహార్కు చెందిన ట్రిడస్ రెమెడీస్ సంస్థ తయారు చేసిన ఏఎల్ -24002 బ్యాచ్ సిరప్లలో కల్తీ జరిగినట్టు బెంగాల్లో గుర్తించారని తెలిపారు. ఈ బ్యాచ్ సిరప్ ఎవరి వద్దనైనా ఉంటే వెంటనే వాడకం ఆపేయాలని ప్రజలకు సూచించారు. మార్కెట్లో ఆ సిరప్ విక్రయాలను వెంటనే నిలిపివేయాలని ఆయన ఆదేశించారు. దీనిపై సమాచారం లేదా ఫిర్యాదుల కోసం టోల్ఫ్రీ నంబరు 1800-599-6969లో సంప్రదించాలని సూచించారు.

# కాంగ్రెస్‌కి బుద్ధి చెప్పడం ఖాయం



మన సాక్షి గొంతుక డెస్క్ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.కేటీఆర్ మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతుందన్నారు.

# ఎల్లాపురం తండా గ్రామపంచాయతీ వివిధ శాఖల అధికారులతోటి భేటీ



**మన సాక్షగొంతుక ప్రతినిధి తిరుమలగిరి సాగర్ మండలం** కొండల్ తిరుమలగిరి సాగర్ మండలంలోని ఎల్లాపురం గ్రామ పంచాయతీలో పనిచేస్తున్నటువంటి వివిధ శాఖల వారితో ఆ గ్రామ సర్పంచి అయినటువంటి కొర్ర సక్రి – శంకర్ నాయక్ సాఫ్ట్ మీటింగ్ నిర్వహించారు ఆ మీటింగ్ లో పలు గ్రామ అభివృద్ధికి సంబంధించినటువంటి విషయాలు అధికారులకు తెలియజేయపరచడం జరిగింది ఈ విషయంలో అధికారులు గ్రామ సర్పంచ్ కలిసి ఆ యొక్క ఊరు డెవలప్ విధానం గురించి పలు అంశాలు చర్చించారు ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ సలహాదారులు కోర్ర శంకర్ నాయక్, ఉప సర్పంచి మెగా సర్మన్ పంచాయతీ కార్యదర్శి శేఖర్ 6 7 వార్డు మెంబర్లు రమావత్ శంకర్ కోర్ర హనుమంతు ఎంపీపీఎస్ స్కూల్ హెడ్మాస్టర్ అమరయ్య అంగన్వాడి టీచర్లు నీలా నాగమణి లలిత ఆశా వర్కర్ జయ వివో ఏ, ఉపాధి హామీ సీనియర్ మేట్ కోర్ర రాజు నాయక్, కోర్ర పిచ్చా నాయక్ నణిక్య తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు ప్రత్యేకంగా బీసీ రక్షణ చట్టం తీసుకురావాలి



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జనవరి 10** హైదరాబాద్ బీసీలకు ప్రత్యేకంగా బీసీ రక్షణ చట్టం తీసుకురావాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు.శనివారం పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ.రాష్ట్రంలోని రెండున్నర కోట్ల మంది బీసీలకు ప్రభుత్వం బీసీ రక్షణ చట్టం అమలు చేయాలని ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బీసీ రక్షణకు ఇటీవల చట్టం చేయడం జరిగిందని ఎస్సీలకు ఎస్టీ లకు ఉన్న అట్రాసిటీ చట్టం మాదిరి గానే బీసీలకు ప్రభుత్వం చట్టం తీసుకువస్తే వారి మీద జరుగుతున్న దాడులు, హింసలు, వివక్షతలకు అడ్డుకట్టు వేయవచ్చు అని ఆయన అన్నారు.రాష్ట్రంలో బీసీలు అత్యధిక సంఖ్యలో ఉన్నప్పటికీ వారిపై అన్యాయాలు దాడులు జరుగుతున్నాయని ఇందుకు కారణం ఎస్సీ ఎస్టీలకు ఉన్న మాదిరిగా రక్షణ చట్టం లేకపోవడమేనని ఏపీలో రక్షణ చట్టం తీసుకువస్తున్న చంద్రబాబు నాయుడుకు బీసీ హక్కుల సాధన సమితి అభినందనలు తెలియజేస్తుందని,, పాలకులు ఎవరైనా ప్రభుత్వాలు మారినా బీసీలకు సంబంధించిన డిమాండ్స్ పట్ల ఏనాడు ఎవరు కూడా సానుకూలంగా స్పందించిన పాపాన పోవడం లేదని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పచ్చిబిసి వ్యతిరేక ప్రభుత్వశీగా ముద్ర వేసుకున్నదని స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కావాలని క్షేత్రస్థాయి నుంచి బీసీలు ఉద్యమిస్తుంటే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి గాని రాష్ట్ర బీజేపీ నేతలకు గాని చెవికి ఎక్కడశీ లేదని అలాగే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ కూడా మాయమాటలతో కాలం వెళ్లబుచ్చుకుంటున్నారు కానీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేకపోయారని అలాగే బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంతకాలం బీసీలను దగా చేసిందే తప్ప బీసీలకు ఒరగబెట్టిందిఏమీ లేదని అందువల్ల బీసీ లోని వివిధ వర్గాల ప్రజలు ఐక్యమై వివిధ సంఘాల ఐక్య బాటను పట్టి పాలకుల మీద ప్రజా యుద్ధ భేరి మోగించాలని ఆయన కోరారు.ఈ సమావేశం లో సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ జాడీ రాజు దాసరాజు జయరాజు, కొమర్రాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో అభివృద్ధి కాదు అన్ని కూల్చివేతలే..?



**గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుక** గత రెండేళ్ల కాలంలో రామగుండం నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగా కుంటుబడిపోయిందని స్థానిక ఎమ్మెల్యే దౌర్జన్య పాలన కొనసాగిస్తూ కూల్చివేతలు పాలన సాగిస్తున్నారని వ్యాల్ల హరీష్ రెడ్డి ఆరోపించారు.శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, విహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి మాట్లాడారు.గత రెండేళ్లలో అక్రమంగా కూల్చివేతలు దౌర్జన్య పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పై విమర్శలు చేశారు. ఇక్కడ మాస్టర్ ప్లాన్ ఉండదు ప్రజాభిప్రాయ సేకరణ అసలే ఉండదు. అర్ధరాత్రి బుల్డోజర్లు ఇండ్ల పైకి వచ్చి అక్రమంగా కూల్చివేతలు మాత్రం చేస్తారు. ప్రశ్నిస్తే దౌర్జన్యం చేయడం.. దేశంలో ఎక్కడ లేని విధంగా 46 మైసమ్మ గుళ్ళు కూల్చి తీవ్ర పాపం మూటగట్టుకున్నారని, ప్రజాస్వామ్యం అంటే ఇదేనా అని ప్రశ్నిస్తే సొంత నిధులు 20 కోట్ల రూపాయలతో హనుమాన్ గుడి కట్టిస్తున్నామని ప్రగల్బాలు వల్లిస్తారు. తన వ్యక్తులతో ప్రశ్నించిన వారిపై దూషిస్తారు. ఇదేనా ప్రజా పాలన అంటూ హరీష్ రెడ్డి ప్రశ్నించారు. ఇక్కడ మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ పార్టీ వారు చెప్పిందే తడవుగా కూల్చివేతలు చేస్తున్నారని ప్రజలకు వివరణ ఇచ్చేందుకు సంబంధిత అధికారులకు మొఖం లేదన్నారు. గత రెండేళ్లుగా కూల్చివేతలు దౌర్జన్యాలు కొనసాగిస్తున్న అధికారులు మాత్రం నోరు మెదపడం లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికుల ఉసురు పోసుకుంటుంది ఎమ్మెల్యే చేస్తున్న అక్రమ బూడిద దందాతో వందలకోట్ల దనార్ధన తీరు, స్థానిక ప్రజల ఉపాధిని కొల్లగొడుతున్న వ్యవహారాన్ని, పోలీసులను అడ్డుపెట్టుకొని చేస్తున్న ఎమ్మెల్యే అరాచకాన్ని రాష్ట్ర రాజధాని హైదరాబాద్, దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆందోళనలతో ఎండగడతామని స్పష్టం చేశారు.2023లో రామగుండంలో ఐటీ టవర్కు 25 కోట్ల రూపాయలు నిధులు అప్పటి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ మంజూరు చేశారని, ఆ నిధులు ఎక్కడికి పోయాయో ఎమ్మెల్యే తెలుపాలని అన్నారు. గత రెండేళ్లలో రామగుండంలో ఒక్క ఉద్యోగం కూడా రాలేదని, అభివృద్ధి చేస్తున్నామని, కూల్చివేతలతో ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. లక్ష్మీ నగర్ లో ఒక్కో వ్యాపారికి కనీసం ఐదు లక్షల రూపాయలు నష్టం జరిగిందని ఇదేనా అభివృద్ధి అంటే అని ప్రశ్నించారు. 15వేల పొట్ల రూపాయలతో పవర్ ప్రాజెక్టులు తీసుకొస్తామని ప్రగల్బాలు చెబుతున్నారని ఎంతమందికి ఉద్యోగాలు కల్పిస్తారు తెలుపాలని కాలుష్య నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు వివరించాలని అలా కాకుండా వేలకోట్ల రూపాయలు అంటూ ప్రచారంతో పబ్బం గడుపుకోవడం ఆక్షేపనీయమని అన్నారు. ఇప్పటికే పారిశ్రామిక ప్రాంతంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా కాలుష్య కోరల్లో చిక్కుకుందని రోజు సగటున ఐదు నుంచి పదిమంది గుండెపోటు, ఊపిరితిత్తులు, క్యాన్సర్, కిడ్నీ సంబంధిత వ్యాధులతో చనిపోతున్నారని ప్రజలను రక్షించుకునేందుకు కాలుష్య నివారణకు చేస్తున్న చర్యలు ఎమ్మెల్యే వివరించాలని పేర్కొన్నారు.మాజీ కో ఆప్షన్ మెంబర్ తస్లీమా భాను,మాజీ కార్పొరేటర్లు అయిత శివ,అడ్డాల గట్టయ్య, రవి నాయక్,బొబ్బిలి సతీష్,బక్కీ కిషన్,మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, , బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్,మాజీ ఎం పి టీ సి శ్రీనివాస్ మహిళ ఉద్యమకారిణి అనుముల కళావతి, పరుశ స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌళి, పోలాడి శ్రీనివాసరావు, అల్లి గణేష్,శ్రీ హరి,బోట్ల పోషం,రవి శంకర్,రొడ్డ సంపత్, మోబిన్,రహమాన్,అజార్, గొర్రె నర్సింగ్,గొర్రె శంకర్, అత్తరుదిన్,ఉదయ్, కొండ సురేష్,గోలి ప్రకాష్,కదర్ల శ్రీధర్, పోయిల రవి, అనిల్, అంజయ్య, షరీఫ్,యాదగిరి, చందపాషా,రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్న కోళ్ల

# పడకల్ సర్పంచ్ చేపంగి ప్రవీణ్



**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 10:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కోళ్ల పడకల్ గ్రామ సర్పంచ్ చేపంగి ప్రవీణ్,కి మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు శ్రీశైలం ఆలయ అర్చకులు ప్రతేకపూజలు నిర్వహించడం జరిగింది గ్రామ సర్పంచిగా గెలిచిన అనంతరం మొట్టమొదటిగా.. శ్రీశైలం మల్లికార్జున స్వామిని అదేవిధంగా శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక స్వామి దర్శించుకోవడం జరిగింది ప్రవీణ్ మాట్లాడుతూ నేను ఏ పని చేసినా.. నాకు కలిసొచ్చిన దైవం శ్రీశైల పుణ్యక్షేత్రం కాబట్టి శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకోవడం జరిగిందని తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో.. కోళ్ల పడకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు శ్రీశైల మల్లికార్జున స్వామి పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం జరిగినట్టుగా గ్రామ సర్పంచ్ తెలియజేయడం జరిగింది



## పెద్దపులి నాగారం గ్రామంలో

# ఇందిరమ్మ చీరల పంపిణీ

**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 10:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు.. గ్రామంలో మాజీ సర్పంచ్ కావలి దశరథ ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేయడం జరిగింది ఇందిరమ్మ రాజ్యం అంటే.. పేదల పాలిట దైవం అంటూ.. ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల విద్యుత్, 500 కే గ్యాస్, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, లాంటి పథకాలు ఎన్నో పేదవారికి చెంద విధంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో.. గ్రామ శాఖ అధ్యక్షులు. ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు, గణపురం రాజు, మాజీ వార్డ్ సభ్యులు కొత్తపల్లి సిద్ధులు గౌడ్, కుండే ఈశ్వరయ్య, బాబ్జాన్ ఖాన్, అన్వర్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



## వీర వనిత చాకలి ఐలమ్మ నూతన

# రజక సంఘం ఏర్పాటు...

**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** జనవరి 10 హైదరాబాద్ వీర వనిత చాకలి ఐలమ్మ నూతన రజక సంఘం ఎన్నుకున్నారు.అధ్యక్షులు గా తుజలాపురం వెంకటేష్ ఉపాధ్యక్షులు గా ఎలిజాల సీనయ్య జనరల్ సెక్రటరీ కాసర్ల సిద్ధయ్య జాయింట్ సెక్రటరీ అనరాజుల పర్శరాములు ట్రెజరర్ ఎస్. సందీప్ లను రజక సంఘం సభ్యులు ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధి, ఐక్యత, సేవా భావనతో ముందుకు సాగుతూ,వీర వనిత చాకలి ఐలమ్మ రజక సంఘానికిలి మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు.

మనందరి నాయకత్వంలో సంఘం మరింత ప్రగతి సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ రజక సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సోమనాథ్ మందిరంపై దాడి అమానుషం

**మన సాక్షి గొంతుక న్యూస్ మందమర్రి** :మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు సప్పిడి నరేష్ ఆధ్వర్యంలో సోమనాథ్ మందిరం పైన దాడి జరిగి 1000 సంవత్సరాలు ముగిసిన సందర్భంగా సోమనాథ్ మందిర పునర్జీవాన్ని కోరుకుంటూ స్థానిక దేవాలయంలో ఈ సంవత్సరం సోమనాథ్ స్వభాభిమాన పర్వం 2026 గా జరుపుకున్నారు ఈ సందర్భంగా సోమనాథ్ పేరు మీద గుడిలో అర్చనలు చేయించారు ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ నాయకులు దీక్షితులు పట్టణ ఉపాధ్యక్షులు శనివారం శ్రీనివాస్ కార్యదర్శి దుర్గం సత్యంబాబు రాములు ఓం ప్రకాష్ శ్రీనివాస్ వేణుగోపాల్ పుల్లూరి సాగర్ మంతెన సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ అంగన్వాడి కేంద్రంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**రామగుండం పట్టణం. మన .సాక్షి గొంతుక** .టీచర్ పెంద్యాల విమల,ఆయా లక్ష్మి  మనాలి ఠాగూర్, సర్పంచ్ మగ్గిడి స్వరూప ను శాలువలతో సన్మానించార పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ముర్ ముర్ ఆదర్శ అంగన్వాడి కేంద్రంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు టీచర్ పెంద్యాల విమల నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ సతీమణి మనలి ఠాగూర్, సర్పంచ్ మగిడి స్వరూప- శ్రీనివాస్ హాజరై టీచర్ పెంద్యాల విమల సంక్రాంతి పండ గను పిల్లలతో హరిదాసు వేషధారణతో, బడబడ రేణిగుంట పళ్ళు పోసి, బొమ్మల కొలువు, భోగిమంటలు, ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ పోటీలలో పాల్గొన్న చిన్నారులకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠా గూర్, గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప- శ్రీనివాస్ ల చేత  బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అనంతరం అంగన్వాడి టీచర్ పెంద్యాల విమల ఆయాలక్ష్మి మక్కాన్సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి ఠాగూర్, గ్రామ సర్పంచి మగ్గిడి స్వరూప- శ్రీనివాస్ లను శాలువలతో సన్మానించడం జరిగింది.  ఈ కార్యక్రమంలో టీచర్ పెండాల విమల, సర్పంచ్ మగ్గిడి స్వరూప-శ్రీనివాస్, మక్కాన్సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి ఠాగూర్,ఆయా లక్ష్మి, ఆశా వర్కర్లు, ఏఎన్ఎం లు, అన్నపూర్ణ, జ్యోతి,పుష్ప, స్రవంతి, శిరీష, కమిటీ సభ్యులు రవళి, మగ్గిడి రమ్య, స్రవంతి, లాస్య, లావణ్య, భాగ్యలక్ష్మి, గర్భిణీలు బాలింతలు, తల్లులు,ప్రీస్కూల్ పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## హామీ ఇచ్చాం = అమలు చేస్తాం కొర్ర శీను



( మనస్సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 10:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారంలో ఏనుచెరువు తండా నుండి తీగలకుంట తండా వరకు 11వ వార్డు మెంబర్.. రోడ్డు మరమ్మతులు సొంత నిధులతో నిర్వహించడం జరిగింది. హామీలల్లో భాగంగా మాటఇచ్చిన ప్రకారంగా ప్రస్తుతం రోడ్డు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించి గుంతలుగా ఉండిపోయిన రోడ్లను మట్టితో నింపడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది అదేవిధంగా ఈ యొక్క విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఏనుగు చెరువు తండా నుండి తీగలకుంట తండ వరకు రోడ్డు వచ్చేటట్లుగా నా వంతు సహకారం చేస్తారని 11వ వార్డు మెంబర్ కొర్ర శీను  ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది

## కొండ గోపి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు








**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**చింతకాని మండల బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి పుట్టినరోజు సందర్భంగా బిజెపి కార్యకర్తలు, సహచరులు మరియు శ్రేయోభిలాషులు రక్తదాన శిబిరాన్ని నాగులవంచ గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగులవంచ గ్రామ పంచాయతీ సర్పంచ్ నారాగని రాంబాయి పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కొండా గోపి మాట్లాడుతూ 25 మంది రక్తదానం చేశారని, కార్యక్రమంలో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రతి సంవత్సరం పుట్టినరోజు నాడు పేదలకు నిత్యవసర సరుకులు అందిస్తున్నామని,ఈ సంవత్సరం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి దాదాపుగా 25 మంది రక్తదానం చేయడం సంతోషకరమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ అంబటి శాంతయ్య,సామినేని అప్పారావు,ఆలస్యం రవి, రౌతు అప్పారావు,కందరు పోయిన కొండలరావు,అంబటి సైదేశ్వరరావు,వంకాయలపాటి త్రివేణి,వంకాయలపాటి శివ, సామినేని బాబురావు,అంబటి లచ్చయ్య,కోపూరి నవీన్, కాసాని బుచ్చిబాబు, అన్నెపోగు తిరుపతిరావు, అంబేద్కర్ నాగరాజు,బిజెపి నాయకులు కోరిపల్లి శ్రీను, ప్రధాన కార్యదర్శి మంగయ్య, అనగాని రామారావు, సత్యనారాయణ,పామర్తి శ్రీను సత్తెనపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా చెట్ల తొలగింపు




**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండనాగారం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఇజ్జగిరి రాములు గ్రామం నుండి బచ్చన్నపేటకు పోయే రోడ్డు మార్గం, చేర్యాల వైపు వెళ్లే రోడ్డు మార్గాన్ని ముండ్ల చెట్లతో పూర్తిగా మూసుకుపోయి రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని ప్రజలకు ఉపయోగపడే విధంగా రోడ్డు ఇరువైపులా జెసిపి తో ముళ్ళ చెట్లను తొలగించారు, ప్రజల శ్రేయస్సు కోసమే పనులు నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమం చల్ల రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## లిటిల్ జీనియస్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**మనసాక్షి చొప్పదండి ఇంచార్జ్/గంగాధర, ఎన్, శ్రీనివాస్**కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధుర నగర్ లోని వివేకానంద లిటిల్ జీనియస్ పాఠశాలలో సంక్రాంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా విద్యార్థులు ఉత్సాహంగా రకరకాల రంగులతో ముగ్గులు వేయడం జరిగింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్  లక్ష్మారెడ్డి మరియు ప్రిన్సిపాల్ మేడమ్ ఉషారాణి మాట్లాడుతూ మన తెలుగు సంస్కృతి సంప్రదాయాల్లో భాగంగా జరుపుకునే పండగల్లో ముఖ్యమైన పండగ సంక్రాంతి  అంటూ మన తెలుగు వైభవాన్ని గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది .అనంతరం విద్యార్థులకు భోగి పళ్ళు పోసి ,విద్యార్థులతో నృత్య ప్రదర్శన చేయించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మూడు వేల కోట్ల రూపాయల భూమిని కాపాడిన హైడ్రా...



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జనవరి 10** హైదరాబాద్ మియాపూర్ లో హైడ్రా భారీ ఆపరేషన్ శనివారం చేపట్టింది. 3 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది.15 ఎకరాలపైగా ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా మియాపూర్ విలేజ్ మక్తా మహబూబ్ పేటలో అక్రమ నిర్మాణాలను తొలగించింది. గత 15 రోజుల నుండి పూర్తిగా వివరాలు సేకరించిన హైడ్రా ఆధికారులు శనివారం ఆక్రమణలు తొలగించారు. గత ఏడాది నవంబర్ లో నగరంలోని గచ్చిబౌలి సంధ్యా కన్వెన్షన్ సమీపంలో అక్రమ కట్టడాలను హైడ్రా ఆధికారులు తొలగించిన సంగతి తెలిసిందే ఇక్కడ ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లేఔట్ లో అక్రమంగా నిర్మాణాలు చేపట్టారు. అంటూ హైడ్రాకు కొందరు ఫిర్యాదు చేయడంతో స్పందించిన హైడ్రా కమిషనర్ అధికారులను రంగంలోకి దింపి పూర్తి వివరాలు సేకరించి అక్రమ నిర్మాణాలు చేపట్టినట్టు గుర్తించారు భారీ పోలీసు బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లేఔట్ లో అక్రమ కట్టడాలను కూడా నేలమట్టం చేశారు. అనుమతి లేని షెడ్లు కట్టడాలను హైడ్రా సిబ్బంది పూర్తిగా తొలగించారు. స్థానిక పోలీసుల సహకారంతో ఈ తతంగం పూర్తి చేశారు.

## అధికారుల నిర్లక్ష్యం కారణంగా కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు



**( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 10:)** రంగారెడ్డి జిల్లా  మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ సర్కిల్ లోని బడంగ్ పేట్ డివిజన్ లో ఎస్ఎన్డీపీ మరియు ట్రంక్ లైన్ అస్తవ్యస్తం నిర్మాణం  కారణంగా డ్రైనేజీ ప్రవాహాన్ని ఆపివేయడంతో భీష్మ నగర్, సాయి నగర్, సాయి గోకుల్ నగర్, సాయి కృష్ణ ఎన్క్లేవ్, నవయుగ కాలనీ, గండారెడ్డి కాలనీతో పాటు బడంగ్పేట్ గ్రామ దోబిగాట్ ప్రాంతం మొత్తం మురుగు నీటితో నిండిపోయింది.ఈ మురికి నీరు నిల్వ ఉండటంతో దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాల ముప్పు తీవ్రంగా పెరిగింది. రాత్రి వేళల్లో ప్రజలు ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొంది. పిల్లలు, వృద్ధులు తీవ్ర అనారోగ్య భయంతో వణికిపోతున్నారు.ఈ దుర్భర పరిస్థితిని స్వయంగా పరిశీలించేందుకు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు  పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీరాములు  మాట్లాడుతూ “మురుగు నీటితో పాటు దోమల బెడద ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారింది. అధికారులు ఇప్పటికైనా స్పందించకపోతే, కాలనీ వాసులతో కలిసి మురుగు నీరు పోకుండా అడ్డుగా పెట్టిన అడ్డంకులను తొలగిస్తాం” అని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యంపై కనీస శ్రద్ధ లేకుండా వ్యవహరిస్తున్న అధికారుల నిర్లక్ష్యాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. తక్షణమే డ్రైనేజీ నీరు ప్రవాహంలోకి రావడం, ఫాగింగ్ నిర్వహించడం, యాంటీ లార్వా చర్యలు చేపట్టడం ద్వారా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పూర్తి నిర్లక్ష్యం వహించారని శ్రీరాములు  మండిపడ్డారు.ప్రజలు కట్టిన పన్నులతో కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన ట్రంక్ లైన్ ఉపయోగానికి లేకుండా పోవడం ఘోర వైఫల్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే ప్రజలతో కలిసి ఉద్యమం తప్పదు” అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు నడికుడ యాదగిరి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లా రెడ్డి, బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణా రెడ్డి, మాజీ కార్పొరేటర్ గౌర రమాదేవి శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు జగదీశ్వర్ రాజు, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,  ప్రధాన కార్యదర్శులు రావుల మల్లేష్, మురళీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సైదులు, రేసు నరసింహ రెడ్డి, సామ సుధాకర్ రెడ్డి, లోకం, కుంటి భాస్కర్, బంగారు సురేష్, దేశపాక జగన్, బంగారు రాహుల్, జి మల్లేష్, ప్రవీణ్ గౌడ్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

మన సాక్షి
గొంతుక
ఆదివారం11 జనవరి2026

# జిరాంజి చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి....




గోదావరిఖనిపట్టణం మన సాక్షి గొంతుక 18న ఖమ్మం లో జరిగేసిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయాలి...సిపిఐ మాజీ ఎమ్మెల్యే మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి...ఎర్రజెండాలతో ఎరుపెక్కిన పెద్దపల్లి.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన జిరాంజీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని సిపిఐ మాజీ ఎమ్మెల్యే మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం నేతృత్వంలో పెద్దపల్లి కేంద్రంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్ నుండి ఎర్రజెండాలతో వందలాదిమంది సిపిఐ కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం సిరి ఫంక్షన్ హాల్లో సభను నిర్వహించారు .ఈ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ మాజీ ఎమ్మెల్యే మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కలవేన శంకర్ హాజరై మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ భారత గడ్డపై 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ముగింపు బహిరంగ సభ జనవరి 18న ఖమ్మంలో సభ ఏర్పాటు చేస్తున్నట్లు దానిని జిల్లాలోని పార్టీ ప్రజా సంఘాలు ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో జరిగే అనేక పోరాటాలకు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వహించిందని నాటి స్వతంత్ర పోరాటం నుండి నేటి వరకు ప్రతి పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర ప్రధానంగా ఉందని వారు అన్నారు. కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మూడోసారి గెలిచిన బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని జిరాంజీ అనే పేరుతో చట్టం చేసి గతంలో 90 శాతం నిధులు కేంద్రం ఇచ్చే పరిస్థితి ఉంటే నేడు దాన్ని 60 శాతానికి కుదించి మిగతా 40 శాతం రాష్ట్రమే భరించుకునే విధంగా చట్టాన్ని చేసి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం లేకుండా చేయాలనే కుట్రలు పన్నుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ దేశంలో కార్మికుల హక్కులను కాలరాస్తూ 44 చట్టాలు ఉంటే నాలుగు కోట్లుగా విభజించి దుర్మార్గపు పాలన చేస్తున్న మోడీ ప్రభుత్వం జిరాంజీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఆపరేషన్ కగారి పేరిట దుర్మార్గంగా నక్సల్స్ ను ఎన్కౌంటర్ చేస్తూ ఆదివాసీలను సైతం అతి క్రూరంగా చంపుతూ ఫలానా డేట్ వరకు దేశంలో ఒక్క మావోయిస్టు కూడా లేకుండా చేస్తామని అనంతరం అర్బన్ నక్సల్స్ అంతం కూడా చేస్తామని బహిరంగంగా ప్రకటించడం అంటే ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసినట్లు అంటూ దుయ్యబట్టారు. ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం చేస్తూ ఎల్ఐసి లాంటి సంస్థల నిధులను కార్పొరేట్లకు దారతత్వం చేసి దుర్మార్గపు పాలన చేస్తున్నారని విమర్శించారు. కమ్యూనిస్టు పార్టీకి గత వైభవం తీసుకురావడానికి సిపిఐ శతాబ్ది ఉత్సవాల వేదికగా జిల్లాలో ఘనంగా ఏర్పాటు చేయడంతో పాటు రేపు 18న ఖమ్మం లో జరిగే సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం, రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్, గోసిక మోహన్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.కనకరాజు,తాళ్లపల్లి మల్లయ్య ,కడారి సునీల్, మడ్డి ఎల్లయ్య, మార్కపురి సూర్య, తాళ్లపల్లి లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పూసాల రమేష్, బాలసాని లెనిన్, రేణిగుంట్ల ప్రీతం, ఆరెపల్లి మానస్, కల్లేపల్లి నవీన్, కన్నం లక్ష్మీనారాయణ, మాటేటి శంకర్,శనిగరపు చంద్రశేఖర్, రాజారత్నం, ఆసాల రమ, తొడుకునూరి రమేష్ కుమార్, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లెటూరు బాట పట్టిన నగర ప్రజలు...



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జనవరి 10** హైదరాబాద్ సంక్రాంతి పండుగకు సొంత ఊర్లకు వెళ్లే వారితో హైదరాబాద్ విజయవాడ వరంగల్ హనుమకొండ హైవేపై వాహనాల రద్దీ భారీ ఎత్తున పెరిగింది. శనివారం ఉదయం మొదలుకొని సాయంత్రం వరకు హైవేపై దారి పొడవున వాహనాలు టోల్ గేట్ వద్ద బారులు తీరాయి.వరంగల్ హనుమకొండ చౌటుప్పల్ పతంగి వద్ద వాహనాల రద్దీ పెరిగింది. మరోవైపు వాహనదారులు గంటల తరబడి ట్రాఫిక్ జామ్ లో ఇరుక్కున్నారు. ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. భువనగిరి రామన్నపేట మీదుగా చిట్యాల కు చేరుకోవాలని గుంటూరు ఒంగోలు వైపు వెళ్లేవారు సాగర్ హైవే మీదిగా వెళ్లాలని స్థానిక పోలీసులు సూచిస్తున్నారు. వరంగల్ హనుమకొండ ములుగు వైపు వెళ్లే వాహనదారులు ఉప్పల్ మీదుగా కాకుండా నాగారం రాంపల్లి మీదుగా వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. సంక్రాంతి సెలవులు వరుసగా రావడంతో ఎంజీబీఎస్ జేబీఎస్ బస్టాండ్ లో రద్దీ భారీ ఎత్తున పెరిగింది సరైన సర్వీసులు లేక గంటల తరబడి ప్రముఖ బస్టాండ్ లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొత్తపేట మార్కెట్ ఎల్బీనగర్ ఉప్పల్ తార్నాక చౌరస్తాలు చాలా సందడిగా మారాయి రద్దీకి అనుకూలంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుంది మరోవైపు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూడా ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది.

## వి6 తీన్మార్ నవీన్ కు ఫోన్ కాల్

# మనోధైర్యం కేఎల్ఆర్



**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 10:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రానికి చెందిన లేమూరు వి6 తీన్మార్ నవీన్ కు ఫోన్ కాల్ లో కేఎల్ఆర్ మాట్లాడుతూ.. ప్రపంచాన్ని పట్టిపిడించే భయంకర భవిష్యత్ మహమ్మారి క్యాన్సర్ అని ఆందోళన వ్యక్తం చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. కందుకూరు మండలం లేమూరు గ్రామానికి చెందిన వి6 సీనియర్ జర్నలిస్ట్, తీన్మార్ యాంకర్ బండ నవీన్ కుర్మను ఫోన్ ద్వారా పరామర్శించారు.ఈ సందర్భంగా క్యాన్సర్ తో 4ఏళ్ల చిన్నారి బండ సహస్ర మృతి చెందటంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఏ రూపంలో... ప్లాస్టిక్ భూతంతో మానవాళిని హరిస్తుందో తెలియని పరిస్థితి అని కిచ్చెన్న మనోవేదన చెందారు.జర్నలిస్ట్ నవీన్ ను ధైర్యంగా ఉండాలని లక్ష్మారెడ్డి సూచించారు. ఎంతో భవిష్యత్ ఉన్న చిన్నారి అకాల మరణం కుటుంబానికి తీరని లోటని కెఎల్ఆర్ అన్నారు.పార్టీ కార్యక్రమాల్లో బిజీగా ఉండటం వల్ల హాజరుకాలేకపోయాయని... త్వరలో వ్యక్తిగతంగా వచ్చి కలుస్తానని మనోధైర్యం ఇచ్చారు కిచ్చెన్న. కుటుంబానికి అండగా ఉండాలని కాంగ్రెస్ క్యాడర్, వ్యక్తిగత సిబ్బందికి లక్ష్మారెడ్డి సూచించారు.

## జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

# మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే



మన సాక్షి గొంతిక జనవరి 10 కామారెడ్డి జిల్లా జుక్కల్ ఆర్ సి కామారెడ్డి:జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు గారు, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులుగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శ్రీ ఏలే మల్లికార్జున్ గారు కలిసి ఈరోజు జిల్లా ఎస్పీ శ్రీ రాజేష్ చంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర శాలువతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఎమ్మెల్యే గారు, డీసీసీ అధ్యక్షులు గారిచే అందిన ఈ ఆత్మీయ సత్కారానికి స్పందించిన ఎస్పీ గారు, జిల్లా శాంతి భద్రతలు, ప్రజల రక్షణకు పోలీస్ శాఖ పూర్తి నిబద్ధతతో పనిచేస్తుందని తెలిపారు.జిల్లా అభివృద్ధి శాంతియుత వాతావరణంలోనే సాధ్యమని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు పేర్కొంటూ, ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖతో సమన్వయం మరింత బలోపేతం చేయాలని సూచించారుఅలాగే డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ, ప్రజల భద్రతే కాంగ్రెస్ పార్టీ ప్రథమ లక్ష్యమని, పోలీస్ శాఖకు సంపూర్ణ సహకారం అందిస్తామని స్పష్టం చేశారు..

# నేడు విద్యుత్ అంతరాయం మహేశ్వరం ఏఈ చక్రపాణి



**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 10:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కేంద్రంలో.. మహేశ్వరం ఏఈ చక్రపాణి మాట్లాడుతూ... 220 కె.వి ఫ్యాబ్ సిటీలో మరమ్మతుల దృష్ట్యా మధ్యాహ్నం 12 గంటల నుండి రెండు గంటల వరకు మంఖల్ ఇండస్ట్రియల్ ఏరియా, ఫ్యాబ్ సిటీ ఇండస్ట్రియల్ ఏరియా, ప్లాస్టిక్ పార్క్, చిర్పల్, రెన్యు సిస్, వెస్ట్ కోస్ట్, ప్రీమియం, అమెజాన్, సుజెన్ మెడికేర్ ఇండస్ట్రియల్ ఏరియాలలో ప్రజయ్, ఇమామ్ గూడ, మంఖాల్ మరియు హర్ష గూడ గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుంది. కావున వినియోగదారులు సహకరించగలరు మహేశ్వరం ఏఈ చక్రపాణి తెలియజేయడం జరిగింది

## డబిల్ గుడా ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించిన

# శ్రీరాములు అందెల



**( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 10:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం డబిల్ గుడా గ్రామంలో గ్రామ సర్పంచ్ బుగ్గాని యాదమ్మయాదయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డబిల్ గుడా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా యువతను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచవచ్చని అన్నారు. మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలలో ఈ తరహా క్రీడా కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి , మండల బిజెపి అధ్యక్షులు యాదిష్, రాష్ట్ర గిరిజన మోర్చా నాయకులు దేశ్యా నాయక్, కిసాన్ మోర్చా నాయకులు కాసాని వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ శంకర్, మండల ప్రధాన కార్యదర్శి ఉపేందర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు.

## బిచ్కుందలో కాంగ్రెస్‌కు

# కొత్త ఉత్సాహం




మన సాక్షి గొంతుక జనవరి10 కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద:కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం పరిధిలోని బిచ్కుంద మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలాన్ని మరింత పటిష్టం చేసే దిశగా కీలక అడుగు పడింది. బిచ్కుంద మున్సిపాలిటీ టౌన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు గారు, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీ ఏలే మల్లికార్జున్ గారు ప్రారంభించారు.గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ టౌన్ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు నేతలు పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలకు ఇది మార్గదర్శక కేంద్రంగా, ప్రజా సమస్యలపై పోరాటాలకు ప్రధాన కేంద్రంగా నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ ఆఫీసులు ప్రజలకు దగ్గరగా ఉండాలని, ప్రజల సమస్యలకు పరిష్కార వేదికలుగా మారాలని ఆయన సూచించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం బిచ్కుంద మండల కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం,పాల్గొన్నారు..

## మరకత శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన

# శంకర్‌పల్లి, చేవెళ్ల మున్సిపల్ కమిషనర్లు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):
మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో శంకర్‌పల్లి, చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ లు యోగేష్, వెంకటేష్ శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ శేఖర్ లు కలిసి వారికి స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాలను బహుకరించారు. వారు మాట్లాడుతూ స్వామివారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆనందంగా ఉండాలని, స్వామివారిని కోరుకున్నట్టు తెలియజేశారు.

## పండుగకు ఊరెళ్తున్నారా....?

# జాగ్రత్త...!

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):**



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సొంతూర్లకు వెళ్లే ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని శంకర్‌పల్లి సీఐ శ్రీనివాస్ గౌడ్ సూచించారు.పండుగ సెలవుల్లో ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేముందు తప్పనిసరిగా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఇళ్లలో విలువైన బంగారు ఆభరణాలు, నగదు వంటి వస్తువులు ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు. చిన్నపాటి జాగ్రత్తలు పాటిస్తే చోరీలను చాలా వరకు నివారించవచ్చని చెప్పారు. సంక్రాంతి దృష్ట్యా చోరీల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. పండుగను ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.చైనా మాంజాను విక్రయించినా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. రోడ్డుపై వాహనదారులకు చైనా మాంజా తగిలి తీవ్ర ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలందరూ సాధారణ దారాన్ని మాత్రమే ఉపయోగించి పతంగులు ఎగరవేయాలని సూచించారు.

## క్రీడల ద్వారా శారీరక దృఢత్వం,మానసిక

# ఉల్లాసం పెంపొందుతాయి



**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**మధిర మండలం దెందుకూరు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ను మానసిక ఒత్తిడిని తగ్గించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని రూరల్ సీఐ డి మధు అన్నారు.గుర్రం సత్యం వారి ప్రాంగణంలో శనివారం రోజున క్రికెట్ టోర్నమెంట్ సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ క్రీడలు నిర్వహించారు.ఈ క్రీడా వేడుకలకు ముఖ్య అతిథిగా రూరల్ సిఐ డి మధు హాజరై ప్రారంభించారు.అనంతరం క్రీడాకారులను రూరల్ సిఐ డి మధు పరిచయం చేసుకొని, పోటీలను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా రూరల్ సిఐ మధు మాట్లాడుతూ క్రీడలతో క్రమశిక్షణ,మానసిక ఉల్లాసం కలుగుతాయన్నారు.శారీరక ఎదుగుదలకు దోహదపడే క్రీడలనుప్రోత్సహించడంసంతోషంగాఉందనితెలిపారు.క్రీడలుసమన్వయం,క్రమశిక్షణ,నాయకత్వలక్షణాలనుపెంపొందిస్తాయని,స్ఫూర్తి,పోటీతత్వం,సమన్వయ ఆకర్షణీయంగా ఉందని, క్రీడల్లో గెలుపోటములు సహజమే అయినా క్రీడాస్ఫూర్తితో పాల్గొనడమే నిజమైన విజయం అని ఆయన చేశారు. బాధ్యతలతో పాటు క్రీడలపై కూడా ఆశక్తి చూపుతూ ఉత్సాహంగా పాల్గొనడం హర్షణీయం అని అన్నారు.




## వంద పడకల హాస్పిటల్ ను పరిశీలించిన

# కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**మధిర పట్టణంలో రెండో డివిజన్ నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కృషితో నూతనంగా నిర్మితమైన వంద పడకల హాస్పటల్ త్వరలో ప్రారంభోత్సవం కలదు.కావున ప్రారంభోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించటం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు,మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య,డివిజన్ కమిటీ అధ్యక్షుడు షేక్ బాజీ బొల్లెద్దు రాజేంద్ర,సజ్జ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు కృష్ణారావు మొదలవారు పాల్గొన్నారు.

# జుక్కల్ నియోజకవర్గం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోండి....



**మన సాక్షి గొంతుక జనవరి 10 కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ.**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి రాహుల్ గాంధీ గారికి కేటీఆర్ గారు విమర్శించినారని కేటీఆర్ గారి దిష్టిబొమ్మను దహనం చేయ డం సరైన పద్ధతి కాదని, బిఆర్ఎస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని బోర్గి సంజీవ్ తెలిపారు. జుక్కల్ నియోజకవర్గ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడంతోపాటు, స్థానికంగా ఉన్న సమస్యలన్నీ పరిష్కరించాలని బోర్గి సంజీవ్ అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్న ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్ ఇవ్వకపోవడం, మహిళలకు గృహలక్ష్మి ఇవ్వకపోవడం, రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకపోవడం, రైతు బంధు, రైతు భీమా, సకాలంలో ఇవ్వకపోవడం మరియు జుక్కల్ నియోజకవర్గ ప్రజలు వివిధ సమస్యలతో తీవ్రంగా ఇబ్బందులు పడుతుంటే? ప్రజా సమస్యలు పట్టించుకోకపోగా ప్రతిపక్ష నాయకులను విమర్శించడం, దిష్టిబొమ్మల దానం చేయడం, ఆత్మ పరిశీలన చేసుకోవాలని బోర్గి సంజీవ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై అనేక ఆశలు పెట్టుకుని గత ఎన్నికల్లో జుక్కల్ ప్రజలు గెలిపిస్తే ?ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా ఆలోచన చేయాలని ? ప్రతిపక్ష నాయకులను విమర్శించడం మానుకోవాలని బోర్గి సంజీవ్ అన్నారు. రేవంత్ రెడ్డి గారి బూతు భాషల తీరు వల్లనే కేటీఆర్ గారు విమర్శ చేసే పరిస్థితి వచ్చిందని బోర్గి సంజీవ్ అన్నారు. రేవంత్ రెడ్డి గారు భాష తీరు మార్చుకోకుంటే? తెలంగాణ ప్రజలు అదే భాషలో మాట్లాడుతారని బోర్గి సంజీవ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకులు, ముఖ్యమంత్రి గారు రాష్ట్ర ప్రజల సమస్య లను దృష్టిలో పెట్టుకొని? అట్టి సమస్యలు పరిష్కారం చేసే దిశగా ఆలోచన చేయాలని, అదే క్రమంలో ముఖ్యమంత్రి స్థాయిలో తన భాష తీరును మార్చుకొని, ఇతరులకు ఆదర్శంగా పాలన అందించాలని? లేని పక్షంలో కార్యకర్తలు, ప్రజలు, నాయకులు, ఇలాంటి భాషలోనే మాట్లాడుకునే దుస్థితి ఏర్పడతాదని బోర్గి సంజీవ్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు నాయకులు కార్యకర్తలకు ఆదర్శంగా ఉండి? తమ భాష తీరును ఆదర్శంగా చూపుకోవాలని? లేని పక్షంలో మానవ విలువలు తగ్గిపోయి? ఒకరినొకరు స్థాయి దిగజార్చుకొని మాట్లాడుకోవడం వల్ల ?మానవ విలువలు తగ్గుతాయని బోర్గి సంజీవ్ అన్నారు. అన్ని పార్టీల కార్యకర్తలను ,సమన్వయంతో అన్ని పార్టీల నాయకులను, సమన్వయంతో తీసుకెళ్లే బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి పైన ఉందని ,ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి దిగజారే స్థాయిలో మాట్లాడడం వల్ల ప్రతిపక్ష నాయకులు ముఖ్యమంత్రి విషయంలో కూడా మాట్లాడితే? ముఖ్యమంత్రి విలువలు తగ్గుతాయని అట్టి విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు గుర్తుపెట్టుకోవాలని బోర్గి సంజీవ్ అన్నారు

# సంక్రాంతి పండుగ నేపథ్యంలో పోలీస్ పహారా మరింత పెంచుతున్నాం



**మన సాక్షి గొంతుక న్యూస్//ప్రతినిధి మంద అశోక్**సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లేవారు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.సంక్రాంతి పండుగ నేపథ్యంలో పోలీస్ పహారా మరింత పెంచుతున్నామని ఆయన తెలిపారు.దీనికి అనుగుణంగా ప్రజలు సైతం తమకు సహకరించాలని కోరారు.ఊరికి వెళ్లే ప్రజలు ఇంట్లో ఉన్న నగదు,బంగారు ఆభరణాలు విలువైన వస్తువులను తమ వెంట తీసుకుని వెళ్లాలని లేదా బ్యాంకు లాకర్ లో అయినా దాచి పెట్టుకోవాలని సూచించారు.దొంగతనాల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, రాత్రి వేళల్లో వీధుల్లో పెట్రోలింగ్,బీట్ గస్తీ ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. దొంగతనాల నివారణకు రాత్రిపూట కాలనీలతో పాటు కమిషనరేట్ పరిధిలోని బస్టాండ్,ఆటో అడ్డా,రైల్వే స్టేషన్లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించామని తెలిపారు.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం బయటకు కనిపించకుండా పరదా కప్పి ఉంచాలి.మెయిన్ డోర్ లోపల నుంచి లాక్ చేసి పక్క డోర్లకు తాళం వేయడం మంచిది. ఊరు వెళ్లేముందు ఇంట్లో బంగారు, వెండి, డబ్బు వంటి విలువైన వస్తువులను బీరువాలో పెట్టకూడదు. బ్యాక్ లాకర్లలో దాచుకోవడం మంచిది.విలువైన వస్తువులు, వ్యక్తిగత ఆర్థిక విషయాల సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దు.బీరువా తాళాలు ఇంట్లో కప్ బోర్డులు లేదా ఇతర ప్రదేశాలలో ఉంచకూడదు.ఊరు వెళితే ఇంటి పక్కనవారికి,సంబంధిత పోలీసులకు సమాచారం అందించడం ద్వారా రాత్రి సమయాల్లో గస్తీ తిరగడానికి వచ్చినప్పుడు ఇంటి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు.రాత్రి సమయంలో ఏదైనా ఒక రూమ్ లో లైట్ వెలుగుతూనే ఉండేలా ఆన్ చేసి ఉంచాలి.అనుమానిత లేదా కొత్త వ్యక్తులు ఇంటి చుట్టూ తిరగడం కనిపిస్తే వెంటనే 100 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వండి.మీ మొబైల్ కి నోటిఫికేషన్ వచ్చేలా.ఇంటికి సీసీ కెమెరా అమర్చుకోవాలి. ఇంటి బయట నాలుగు దిక్కులు కవర్ అయ్యేలా కెమెరాలు పెట్టాలి.స్థానిక పోలీస్ స్టేషన్ నంబర్‌ను తమ ఫోన్లలో ఉంచుకోవడం మంచిది. చుట్టుప్రక్కల వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్లడం, ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి.ఇంట్లో ఎవరైనా మహిళలు,వృద్దులు వద్దకు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే నమ్మవద్దని చెప్పాలి. ప్రతి ఒక్కరు ఈ సూచనలను పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## మారేళ్లపాడు లిఫ్ట్ పనులలో

# వేగం పెంచాలి



**మన సాక్షి గొంతుక జనవరి 10.పినపాక ప్రతినిధి గద్దల నాగేశ్వరరావు**

అశ్వాపురం :మారేళ్లపాడు లిఫ్టు పనులలో వేగం పెంచి, ఈ ఏడాది మార్చి నాటికి పనులు పూర్తయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశించారు. శనివారం మండల పరిధిలోని బిజీ కొత్తూరు సమీపంలో గల సీతారామ పంప్ హౌస్ కాలువ వద్ద మారెళ్ళ పాడు లిఫ్ట్ ఇరిగేషన్ కోసం చేపడుతున్న పనులను ఆయన పరిశీలించారు. మండల రైతం గానికి సాగునీరు అందించే ఈ ప్రాజెక్టును త్వరతిగతిన పూర్తి చేస్తే వేలాది ఎకరాలకు సాగు నీ రంది రైతులు బంగారం పండిస్తారన్నారు. మారేళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించిన పనులలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. అనుకున్న సమయానికి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తిచేసి వచ్చే ఖరీఫ్ నాటికి రైతులకు నీరందించాలన్నారు. పనులలో మరింత వేగం పెంచి అనుకున్న సమయంలోపు ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి బిక్షమయ్య, గాదె కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించిన

### శంకర్‌పల్లి మండల కురుమ శాలివాహన సంఘం నాయకులు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):**శంకర్‌పల్లి మండల పరిధిలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులుగా గెలిచిన కురుమ కులస్తులు కొత్తపల్లి ఉపసర్పంచ్ లక్ష్మణ్, లక్ష్మారెడ్డిగూడ పాండు, హరివర్ధన్, గాజులగూడ ఆంజనేయులు లను కురుమ శాలివాహన సంఘం నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల సభ్యులు వెంకటేష్, పాండు, పత్తేపురం వెంకటేష్, బాలరాజు, వాసుదేవ్ ఉన్నారు.



## సెయింట్ మేరీస్ లో ఘనంగా సంక్రాంతి సంబురాలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్ నందు గల సెయింట్ మేరీస్ పాఠశాలలో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీలత రెడ్డి మాట్లాడుతూ ప్రతి పండగ నేపథ్యాన్ని దానిలోని సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకోవలసిన అవసరం ఉందని పండగలు మనలోని ఒంటరి తనాన్ని పోగొట్టి మనమందరం ఒక్కటే అనే భావనను మనలో నూతన ఉత్సాహాన్ని నింపుతాయని తెలిపారు.కవి వ్యాఖ్యాత తెలుగు ఉపాధ్యాయులు పాఠశాల పి.ఆర్. ఓ. రంగరాజు ప్రసాద్ సంక్రాంతి పండగ విశిష్టతను జరుపుకోవలసిన అవసరాన్ని విద్యార్థులకు చక్కగా వివరించారు.బాలికలకు నిర్వహించిన ముగ్గుల పోటీల లో రంగరాజు సంధీష , గీతాంజలి,త్రివేణి న్యాయ నిర్ణేతలుగా విచ్చేశారు.ప్రిన్సిపాల్జైమోన్థామస్,జైపాల్రెడ్డి,రాజిరెడ్డి,ప్రమీల,నర్మద,శైలజ,వాణిశ్రీ,సరిత, సంపత్,పృథ్వీ,సాగర్గుణవర్ధన్,హేమలత, నరసింహ,రాజు,విద్యార్థులు ఉపాధ్యాయులుపాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.



## ఆకుల మైలారం గ్రామానికి ఎంపీ నిధుల తో రోడ్లు

**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 10:)**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం ఆకల మైలార గ్రామంలో ఎంపీ.కొండ విశ్వేశ్వర్ రెడ్డి (ఎంపీ నిధులతో) సహకారంతో ఈరోజు మన ఆకుల మైలారం గ్రామంలో సిసి రోడ్లు వేయటం. అర్చన కృష్ణ కుమార్ ఇంటి నుండి కొండోజు జగన్ చారి ఇంటి గల్లి వరకు రోడ్డు వేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, నరేష్ , ఉప సర్పంచ్ సురేష్ సీనియర్ నాయకులు అర్చన వెంకయ్య , పాండు, జితేందర్ రెడ్డి, నారన్ రెడ్డి, రెడ్డికాళిదాస్, కృష్ణ కుమార్, వార్డు సభ్యులు శ్రీనివాస్, రాధిక, రాజు, శ్రీశైలం శ్రీకాంత్ రితికేష్ తదితరులు పాల్గొన్నారు.




## చదువుతో పాటుగా క్రీడల్లో రాణించాలి

**స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 10, (మనసాక్షి గొంతుక) :** విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లో రాణించాలని సీనియర్ క్రీడాకారుడు, కానిస్టేబుల్ మసి కుమార్ అన్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మండలంలోని తాటికొండ గ్రామంలో నిర్వహించే క్రీడాకారుల సౌకర్యార్థం పదివేల విలువైన క్రికెట్ కిట్టు, క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈసందర్భంగా కుమార్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం, శరీర దృడత్వాని కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మారపాక ఎల్లస్వామి, అనంతపురం హరిప్రసాద్, మారపాక సందీప్, మారపాక నాగరాజ్, మారపాక శ్యామ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ కూలీల జీవనాధారాన్ని దెబ్బతీస్తోన్న కేంద్ర ప్రభుత్వం



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**ఏఐసీసీ,టీపీసీసీ ఆదేశాల మేరకు జనగామ జిల్లా కేంద్రంలో శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి ధన్వంతి లకావత్ మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకాన్ని పేరు మార్పు పేరుతో నిర్వీర్యం చేసే కుట్రకు పాల్పడుతోందని తీవ్రంగా విమర్శించారు.పథకం పేరు మార్చడం మాత్రమే కాకుండా,గ్రామీణ కూలీలకు ఇచ్చే పని దినాలను తగ్గించడం,వేతనాల చెల్లింపుల్లో తీవ్ర ఆలస్యం,కేంద్రం వాటా నిధులు సకాలంలో విడుదల చేయకపోవడం,రాష్ట్రాలపై అనవసరమైన నిబంధనలు విధించడం,పని అడిగిన ప్రతి కూలీకి పని కల్పించాల్సిన చట్టబద్ధ బాధ్యతను విస్మరించడం,సోషల్ ఆడిట్, మస్టర్ రోల్ వంటి ప్రక్రియలను క్లిష్టం చేయడం వల్ల కూలీలు పనులు పొందలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులను కేంద్ర ప్రభుత్వం కావాలనే నిలిపివేసి,లక్షలాది మంది గ్రామీణ కూలీల జీవనాధారాన్ని దెబ్బతీస్తోందని ఆరోపించారు.ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం గ్రామీణ పేదల హక్కు అని, దానిని బలహీనపరిచే ఏ ప్రయత్నాన్నైనా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు.టీపీసీసీ పిలుపు మేరకు ఫిబ్రవరి 26వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా దీక్ష,శాంతియుత ధర్నా, గ్రామ సభ తీర్మానం తదితర కార్యక్రమాల ద్వారా ప్రజలకు న్యాయం జరిగేలా చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఖండిస్తూ కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్,మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్,మాజీ మున్సిపల్ చైర్మన్ వేమల్ల సత్యనారాయణ రెడ్డి,డాక్టర్ రాజమౌళి,మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వంగాల కళ్యాణి,సేవాదళ్ సుంకరి శ్రీనివాస్ రెడ్డి,అనుబంధ సంఘాల అధ్యక్షులు మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిరా,మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు జాఫర్ షరీఫ్, ఆర్టీఏ మెంబర్ అభి గౌడ్,దిశా సభ్యులు బక్క శ్రీను,డిసిసి ప్రధాన కార్యదర్శి వంగాల మల్లారెడ్డి,కొత్త కరుణాకర్ రెడ్డి,జనగామ పట్టణ బిసి సెల్ అధ్యక్షులు పిట్టల సతీష్,మహిళా కాంగ్రెస్ జనగామ పట్టణ అధ్యక్షురాలు శ్రీలత,చింతకింది మల్లేష్,తాజా మాజీ కౌన్సిలర్ గాదపాక రామచంద్రం,మంత్రి శ్రీశైలం,బృంగి భాస్కర్,బోట్ల నర్సింగ రావు,వేముల మల్లేష్, కురుమ సంఘం నాయకులు జాయ మల్లేష్,బోట్ల నర్సింగ్ రావు,వికలాంగుల సంఘం అధ్యక్షుడు మేకల సమ్మయ్య,ఈదులకంటి వెంకటరెడ్డి ,ఇప్పలగడ్డ సర్పంచ్ రాజు,కళ్యాణం సమ్మయ్య,మైనార్టీ సీనియర్ నాయకులు ఎండీ అజారుద్దీన్,గౌస్,నోముల రాజు,సిద్ధం శివ,కాముని శ్రీనివాస్,కట్ట కృష్ణ, లింగాల రాజేందర్ రెడ్డి,వార్డు అధ్యక్షులు మచ్చ ప్రవీణ్,విజయ్, మిద్దెపాక స్టాలిన్,ఆజాం,మంతపురి ప్రకాష్,పులిగిల్ల శివ,బిర్రు సత్యనారాయణ,అండాలు,కడకంచి లక్ష్మి, వార్డు అధ్యక్షురాలు అనిత, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కంఠ భరితంగా జాతీయ కబడ్డీ పోటీలు...



**మన సాక్షి గొంతుక. జనవరి 10..పినపాక ప్రతినిధి, గద్దల నాగేశ్వరరావు**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, ఏడూళ్ల బయ్యారం గ్రామంలో గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న అండర్ 17 జాతీయ కబడ్డీ పోటీలు క్వాటర్ ఫైనల్ కు చేరుకున్నాయి. దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి పోటీలకు హాజరైన జట్లు గెలిపే లక్ష్యంగా తలపడ్డాయి. క్వాటర్ ఫైనల్ కు చేరుకున్న జట్లు సెమీఫైనల్ లో స్థానం దక్కించుకునేందుకు ఉత్సాహకరంగా పోటీల్లో తలపడుతున్నాయి. ఆదివారంతో ఈ కబడ్డీ క్రీడల పోటీలు ఫైనల్ చేరుకుంటాయి. భారీగా క్రీడలను వీక్షించేందుకు హాజరైన జనం : మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ఏడూళ్ల బయ్యారం గ్రామంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించడంతో పోటీలను వీక్షించేందుకు పెద్ద ఎత్తున జనం హాజరవుతున్నారు. వెనక పినపాక మండలంమే కాక అశ్వాపురం మణుగూరు బూర్గంపాడు మండలాల నుండి సైతం కబడ్డీ ప్రేమికులు ప్రజలు పెద్ద ఎత్తున హాజరవుతున్నారు. క్రీడాకారులు తలపడుతున్న తీరుకు ఆనందంతో కేరింతల కొడుతున్నారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులు సైతం వారి క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ సూపర్ లను ఆకట్టుకుంటున్నారు.

## తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికలలో బిజెపి పార్టీని ఆదరించాలి...



**మన సాక్షి గొంతుక /తొర్రూర్ జనవరి 10.**రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తొర్రూరు మున్సిపాలిటీ పై కాషాయ జెండా ఎగురవేసి బీజేపీ సత్తా చాటాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫంక్షన్ హాల్ లో తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం బీజేపీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ సభాధ్యక్షత వహించగా బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్, జిల్లా ఇన్చార్జి కట్ట సుధాకర్ లు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో తొర్రూరు పట్టణంలోని 16వార్డుల్లో బీజేపీ పోటీ చేస్తుందని, ఎవరితోనూ పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని, రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు ఖచ్చితంగా ఒంటరిగానే పోటీ చేస్తామని, ఈమేరకు పక్కాగా ప్రణాళికలు రచిస్తున్నామని,గత పార్లమెంటు ఎన్నికల్లో తొర్రూరు పట్టణంలో సుమారు ఐదు వార్డుల్లో అధికార పార్టీ కంటే కూడా ఎక్కువ ఓట్లు సాధించామని అదే పోరాట స్ఫూర్తిని అనుసరిస్తూ రాబోయే ఎన్నికల్లో బీజేపీ శ్రేణులు కష్టపడి పని చేసి ఆయా వార్డుల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, దేవరాయ ఎల్లయ్య, సీనియర్ జిల్లా నాయకులు శశిధర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు అలిసేరి రవిబాబు, జిల్లా నాయకులు సుంకరనేని కోటేశ్వర్,ధరావత్ శ్రీనివాస్,కన్నెకంటి కృష్ణారెడ్డి,కె.పులేందర్,సిహెచ్. సత్యనారాయణ,వివిధ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కొరివిపల్లి ముద్దుబిడ్డ మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు

### 60వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు




**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి10.** మెదక్ జిల్లా ప్రజా నేతకు ఘనంగా కొరివి పల్లి ముద్దుబిడ్డ మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు 60వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు కొరివిపల్లి దుర్గమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు రెండు తెలుగు రాష్ట్రాల్లో పరిచయం అక్కర్లేని ప్రజా నాయకుడు మైనంపల్లి హనుమంతరావు ఆయన చేసిన సేవలు ప్రజలు ఏనాటికి మర్చిపోలేనివి ఆయన మాట్లాడుతూ ప్రజలకు నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు సేవ చేస్తా అన్నారు తన జన్మదిన వేడుకలకు గ్రామాల నుండి పట్టణాల నుండి తరలివచ్చిన భారీ జనం యువలోకం అభిమానులు పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పట్టణం నుండి 300 కార్లతో భారీ ర్యాలీగా జన్మదిన వేడుకలకు బయలుదేరిన అభిమానులు ప్రజల సమస్య నా సమస్య అని చెప్పగానే చెప్పారు మెదక్ ప్రజలకు నాటి కాలం నుండి చేసిన సేవలు అందులో భాగంగా ఉచిత వాటర్ సరఫరా పాఠశాలలో ప్లేట్ల పంపిణీ గ్రామాల్లో దేవాలయాలకు అందించిన సేవలు ఇలా అనేక రకాలుగా సేవలందిస్తూ మెదక్ ప్రజల అభిమానాన్ని చూరగొన్న మహా నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజలకు ప్రజాక్షేత్రంలో అందుబాటులో అంటూ తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తూ గతంలో మెదక్ ఎమ్మెల్యే కూడా పనిచేశారు ప్రజాసేవలో నాయకుడిగా ప్రత్యేక ముద్ర మైనంపల్లి సోషల్ సర్వీస్ ద్వారా ప్రాంతాల్లో కరోనా కష్ట కాలంలో పేదల ప్రజానీకానికి కష్టకాలంలో ఆదుకున్న ప్రజా హృదయ నేత ఎన్నో రక్తదాన శిబిరాలు పండుగల సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు మెదక్ ప్రజలతో మైనంపల్లి కుటుంబానికి విడదీయలేని బంధం ఆనాటి కాలం నుండి నేటి వరకు మైనంపల్లి కుటుంబం ప్రజలకు అన్నివేళలా సేవలందిస్తూనే ఉంది ఆ నమ్మకం ప్రేమాభిమానంతో మరోసారి ప్రజలు ఆశీర్వదించారు మనసున్న మహానేత మైనంపల్లి పేద ప్రజలకు ఎల్లవేళలా అండదండ పల్లె పట్టణమని తేడా లేకుండా ప్రజాసేవ కోసం పరితపించిపోయే ప్రజా నాయకుడు అదేవిధంగా ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందరికీ అందే విధంగా కృషి చేస్తామన్నారు పిలిస్తే పలుకుతా వస్తే ఆదరిస్తా ప్రజలు రకరకాల సమస్యలు వచ్చినప్పుడు తన వంతు సహకారం అందరికీ అన్నివేళలా దొరుకుతుందని భరోసా కల్పించిన అభ్యుదయనేత ప్రజల పక్షాన ఎల్లవేళలా పోరాడుతా ప్రజాభివృద్ధికి పాటుపడుతున్నాను జన్మదిన వేడుకలు వచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు



## ప్రతి ఆడబిడ్డ కళ్ళలో సంతోషం చూడడమే నా లక్ష్యం

**రామగుండం పట్టణం. మన.సాక్షి. గొంతుక .** అంతర్గం మండలం చెందిన 31 మంది కళ్యాణ లక్ష్మి మరియు షాది ముభారఖ్ లబ్ధిదారులకు రూ.31లక్షల 3 వేల 596 రూపాయల – విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో మరియు అధికారులతో కలిసి పంపిణీ చేసిన గౌరవ రామగుండం శాసనసభ్యులు శ్రీ. ఎం ఎస్ రాజ్ ఠాకూర్ రామగుండం నియోజకవర్గం అభివృద్ధి చేయాలి అనే ఆలోచనతో ముందుకు వెళుతున్న ప్రతి నిరుపేద కుటుంబాలకు గుర్తించి తెలంగాణ ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి అందే విధంగా చేస్తున్నాం ప్రజా ప్రభుత్వంలో ప్రతి గల్లీలో ప్రతి గ్రామంలో రోడ్లు మరియు డ్రైనేజీ లైటింగ్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు కూడా సహకరించాలనీ కోరారుతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క ఐటీ శాఖ మంత్రివర్యులు ,దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం నియోజకవర్గం అభివృద్ధి ఈ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండే విధంగా చేస్తాను ఈ కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులు, అధికారులు,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు



## మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ ను పరమర్శించిన

### టిపిసిసి అధికార ప్రతినిధి పల్లె రామ్ చందర్ గౌడ్

**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి10** మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ కుమారుడు ఎలేందర్ గౌడ్ హఠాన్మరణం చెందడంతో తీవ్ర శోక సంద్రంలో మునిగిన కుటుంబ సభ్యులను, వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ ను కలిసి పరమర్శించిన టిపిసిసి అధికార ప్రతినిధి పల్లె రామ్ చందర్ గౌడ్ కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పి ఓదార్పు అందించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జెగ్గ అశోక్ గౌడ్,మెదక్ జిల్లా బిసి సంఘం నాయకుడూ శివకృష్ణ గౌడ్, నర్సాపూర్ బీసీ సంఘం ఇన్చార్జి నలచేరువు నరేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు టీ కే లక్ష్మణరావు సంస్మరణ సభ



**మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):**వరంగల్ జిల్లా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వ్యవస్థాపక సభ్యులు టికే లక్ష్మణరావు సంస్మరణ సభ శనివారం నగరంలోని సికేఎం కళాశాల మైదానంలో టి డబ్ల్యూజెఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షులు జక్కుల విజయకుమార్,కార్యదర్శి బొట్ల స్వామిదాసు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా లక్ష్మణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్ మాట్లాడుతూ...లక్ష్మణరావు మృతి జర్నలిస్టు లోకానికి తీరని లోటు అన్నారు.జర్నలిస్టుల సంక్షేమానికి,సమస్యల పరిష్కారానికి ఆయన ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు.లక్ష్మణరావు ఆశయ సాధన కోసం టి డబ్ల్యూ జె ఎఫ్ సభ్యులు కృషి చేయాలని కోరారు.అనంతరం టి డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ పాలడుగుల సురేందర్ మాట్లాడుతూ....లక్ష్మణరావు ఆశయాలు సాధనకు జర్నలిస్టులందరూ తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడి జర్నలిజం విలువలు కాపాడుతూ హక్కుల సాధనకు నిరంతరం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో టి డబ్ల్యూ జేఎఫ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు వెల్ది రాజేందర్,సంయుక్త కార్యదర్శి బావండ్లపల్లి కిరణ్ కుమార్,సహాయ కార్యదర్శి రాంపెల్లి శ్రీనివాస చారి,జి మొగిలి,కన్నాల రవి,గ్యాధె నవీన్,వి రాజు,చీకటి వంశీ,వారణాసి మోహన్,కోడెపాక శ్రీకాంత్,హనుమకొండ విజయ్ కుమార్,పోలేపాక మధు,కార్తీక్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఎం ఉద్యోగులును రెగ్యులర్ చేయాలని రాష్ట్ర అధ్యక్షులు ఎం.నరసింహ డిమాండ్




**మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగీ నాగేందర్):**వరంగల్ జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు కందిక చెన్నకేశవులు మరియు ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా శివనగర్ తామర భవన్లో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా మీటింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎం.డీ యూసఫ్ మరియు రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇద్దరు మాట్లాడుతూ...ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరనీ వెంటనే రెగ్యులర్ చేయాలనీ (లేదా) 2016 సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని,మహిళా ఉద్యోగులకు 180 రోజులు వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ...నేషనల్ హెల్త్ మిషన్ లో గత 26 సంవత్సరాలుగా దాదాపు 17 వేల మంది ఉద్యోగులు వివిధ కేటగిరిలో రాష్ట్రవ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్నారని కేంద్రము 60 శాతం నిధులు,రాష్ట్ర ప్రభుత్వాల 40 శాతం నిధులుతో నడుస్తున్నటువంటి స్కీం ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఈ సభ ముఖంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హసీనా బేగం,జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఆచంట అభిషేక్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ డీ. స్వప్న మరియు తదితరులు పాల్గొన్నారు.

### సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించిన శంకర్‌పల్లి మండల కుమ్మర

## శాలివాహన సంఘం నాయకులు




**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):**శంకర్‌పల్లి మండల పరిధిలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులుగా గెలిచిన కుమ్మర కులస్తులు కొత్తపల్లి ఉపసర్పంచ్ లక్ష్మణ్, లక్ష్మారెడ్డిగూడ పాండు, హరివర్ధన్, గాజులగూడ ఆంజనేయులు లను కుమ్మర శాలివాహన సంఘం నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల సభ్యులు వెంకటేష్, పాండు, పత్తేపురం వెంకటేష్, బాలరాజు, వాసుదేవ్ ఉన్నారు.

# మోడీ విధానాలతో రైతు కార్మికుల పరిస్థితి అగమ్యగోచరం




**మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):**కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలతో రైతుల కార్మికుల పరిస్థితి ఆందోళన కరంగా మారిందని తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్,నూతన విత్తన,విద్యుత్తు చట్టాలను,వి బి జి రామ్ జి పథకాన్ని ఉపసంహరించాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు.ఈరోజు అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్)అఖిలభారత కార్మిక సంఘాల వేదిక (ఏఐసిటియు),అఖిలభారత వ్యవసాయ కార్మిక సమాఖ్య (ఏ ఐ ఏడబ్ల్యూ ఎఫ్) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక కర్షక కూలీల వ్యతిరేక చట్టాలను వ్యతిరేకిస్తూ తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో భారీ రాస్తారోకో నిర్వహించి నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతాంగం ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తున్న సరైన ధర లేక మార్కెట్ దోపిడీకి గురై దివాలా తీస్తూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అలాంటి రైతాంగాన్ని కాపాడటానికి పంటల మద్దతు ధర చట్టం చేయకుండా తాత్సారం చేస్తూ రైతులకు హాని కలిగించే విధంగా ఇతర కంపెనీలకు కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూరే విధంగా నూతన విత్తన చట్టాన్ని అలాగే కేంద్ర విద్యుత్ చట్టాన్ని తీసుకురావడం అన్యాయం అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు కనీసం వంద రోజులు ఉపాధి కల్పించే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సైతం సరిగ్గా అమలు చేయకుండానే వికసిత్ భారత్ జి రామ్ జి పథకంగా మార్చి గత చట్టానికి తూట్లు పొడిచిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఇలాంటి విధానాలను మానుకోవాలని లేకపోతే ప్రజా పోరాటాలతో తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు.ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ...కార్మిక వర్గానికి ఎంతో ఉపయోగకరంగా ఉండే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకురావడంతో కార్మిక హక్కులను హరించి పెట్టుబడుదారులకు అనుకూలంగా మార్చినట్లు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక హక్కులను కాపాడుతామని చెప్పి అధికారంలోకి వచ్చి ఇలాంటి కార్మిక వ్యతిరేక విధానాలు తీసుకురావడం దారుణం అన్నారు ఇప్పటికైనా అలాంటి చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఆందోళన కార్యక్రమంలో ఏఐసిటియు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నర్ర ప్రతాప్ ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబా బాబురావు ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు సుంచు జగదీశ్వర్ జిల్లా ఉపాధ్యక్షుడు మాలోత్ సాగర్ కార్మిక రైతు సంఘాల జిల్లా నాయకులు తాటికాయల రత్నం ఐతం నాగేష్ గణిపాక ఓదెలు మహమ్మద్ మహబూబ్ పాష మహమ్మద్ మాశూక్ ఎగ్గని మల్లికార్జున్ మాలి ప్రభాకర్ జక్క అశోక్ మార్త నాగరాజు మార్తసుధ యాదగిరి లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడీ విధానాలపై విశాల ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి.



**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం** నిడమనూరు మండలం నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలపై విశాల ఐక్య ఉద్యమాలకు కార్మిక వర్గం రైతాంగం సిద్ధం కావాలని కేవీపీయస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్, రైతు సంఘం మండల కార్యదర్శి నల్లబోతు సోమయ్య లు పిలుపునిచ్చారు. నిడమానూరు లో కరపత్రం ఆవిష్కరించి అనంతరం వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం 3వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజావ్యతిరేక చట్టాలను తెచ్చి దేశ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుందని విమర్శించారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్ని రద్దుచేసి నాలుగు లేబర్ కోట్స్ తెచ్చి కార్మిక వర్గాన్ని మరింత దోపిడీ చేయడానికి అవకాశం ఇచ్చిందని అన్నారు. అనేక పోరాటాల ఫలితంగా వామపక్షాల మద్దతు తో 2005 లో వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో పేదలు పొట్టలు కొట్టే విధంగా విబిజి రాంజీ జీ చట్టం తేవడం దుర్మార్గమైన చర్య అన్నారు.మోడీ సర్కార్ కనీస మద్దతు ధరల చట్టం చేయకపోగా విద్యుత్ సవరణ బిల్లు పేరుతో విద్యుత్తు రంగాన్ని ప్రైవేటుపరం చేసి ప్రజల పై భారం పడేవిధంగా కొత్త చట్టం తెచ్చిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ సహజ వనరులను స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం మత విద్వేషాలు రెచ్చగొట్టడం బిజెపి విదానంగా మారిందని.ఈ విధానాల పైన పెద్ద ఎత్తున ప్రజల్ని సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. రైతు సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘాల దేశవ్యాప్త ప్రచార క్యాంపెయిన్ లో భాగంగా ఈనెల 8 నుండి 13 వరకు జీపు జాతల ద్వార గ్రామాలలో ప్రజలను చైతన్యం చేస్తామని తెలిపారు. జనవరి 19న కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలపైన ఇప్పుడు తెచ్చిన చట్టాల పైన నల్లగొండలో నిర్వహించే సభకు కార్మికులు రైతాంగం ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మోడీ ప్రభుత్వానికి ఒక హెచ్చరిక పంపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డి వై యఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యులు మల్లికంటి చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కుంచం శేఖర్, డి వై యఫ్ ఐ మండల అధ్యక్షులు వెంపటి మహేష్, తదితరులు పాల్గొన్నారు.



### తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం మస్జిద్ ప్రారంభ

## గొప్ప ధార్మిక సభ

**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**

బోనకల్ మండల కేంద్రంలోని ముష్టికుంట్ల గ్రామంలో తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం కొత్తగా నిర్మించిన మజీద్ ప్రారంభోత్సవంలో గొప్ప ధార్మిక సభ నిర్వహించడం జరుగుతుందని సభా అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా ముస్లిం ఐక్యసంఘం అధ్యక్షులు బోనకల్లు మండలం ముఖ్య అతిధులు హజ్రత్ మౌలానా రిజ్వానుద్దీన్ సాహెబ్ మారుఫీ,షేకుల్ హదీస్ జామియా ఇస్లామియా ఇషాఅతుల్ ఉలూమ్ అక్కల్ కోవా మహారాష్ట్ర,తెలుగు ప్రసంగీకులు హజ్రత్ మౌలానా అబ్దులు ముస్థఆన్ సాహెబ్, నాజీమ్ జామియా అతీఖుర్ రహ్మాన్ లిల్ బనాత్ ఆంధ్రప్రదేశ్ మొదలగున్నవారు పాల్గొంటున్నారని.ఈ పవిత్రమైన గొప్పధార్మిక సభలో ముస్లిం సోదరలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనవలసిందిగా ముస్లిం ఐక్య సంఘం బోనకల్ మండల అధ్యక్షులు మహబూబ్ పాషా తెలిపారు.

## సంపాదన భద్రత ఇస్తుంది సేవాగుణం ఆత్మ సంతృప్తినిస్తుంది. అమీర్ అలి ఫౌండేషన్



**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం**గుర్రంపోడు మండలం మొసంగి గ్రామంలో నిరుపేద వృద్ధుడు బిక్షమయ్య భార్య పిల్లలు లేరు ఒంటరిగా ఉంటూ ఆనారోగ్యంతో భాదపడుతున్నారు. పని చేసుకోలేని పరిస్థితి అని అమీర్ అలి ఫౌండేషన్ దృష్టికి తీసుకువచ్చిన మొసంగీ గ్రామ యువకుడు అదేపు సంతోష్ ఆధ్వర్యంలో నెల రోజులకి సరిపడే నిత్యవసర కిరాణా సరుకులు బియ్యం కూరగాయలు అందించటం జరిగింది.ఈ కార్యక్రమం లో పాల్గొన్న గ్రామస్తులు బాల మార కొండయ్య మాట్లాడుతూ సోషల్ మీడియా లో అమీర్ అలి ఫౌండేషన్ సేవ కార్యక్రమాలని గమనించి ఆదేపు సంతోష్ ఫౌండేషన్ వారిని వాట్సాప్ ద్వారా సమాచారం ఇచ్చి ఒంటరి వృద్ధుడి సహాయం అందించాలని కోరడం జరిగింది. శ్రమ మన ఆయుధం సేవ మన లక్ష్యం నినాదం తో నిరుపేదలకు సహాయం అందించేందుకు ఫౌండేషన్ సభ్యులు ముందుకురావడం అభినందనీయం అన్నారు ఫౌండేషన్ వ్యవస్థాపకులు అమీర్ అలి మాట్లాడుతూ మనం చేసే పని సంపాదన మనకి భద్రత ఇస్తే మనలోని సేవా గుణం ఆత్మ సంతృప్తినిస్తుంది.ఇక్కడ వృద్ధుడి గురించి మాకు తెలియచేసి అతనికి సహాయం అందేలా చేసిన సంతోష్ కి ఫౌండేషన్ తరుపున అభినందనలు ఒక్క ఆలోచన పదిమంది సహాకారం ఒక కుటుంబానికి చేయూతనిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమం లో ఖాజ మైనుద్దిన్ ఆదేపు సంతోష్ గౌస్ బాబ యన్.బాల మారకొండయ్య జానిపాష ఆదేపు లింగయ్య బడుగుల శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మనసున్న మహానేత పైడి శ్రీధర్ గుప్తా



**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవర10.** ప్రజాసేవలో మనసున్న మహా నేత పైడి శ్రీధర్ గుప్తా భవిష్యత్తు రాజకీయాల్లో బరిలో ఉంటా భవిష్యత్తులో ప్రత్యక్ష రాజకీయాల్లో ఉంటూ ప్రజాసేవలో ఉంటూ తన వంతు కృషి చేస్తానని అన్నారు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా అనేక కార్యక్రమాల్లో పాల్గొంటూ ట్రస్టు ద్వారా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు వినాయక చవితి పండుగ సమయాల్లో పూజ కార్యక్రమాలు అన్న దాన కార్యక్రమం చేపడతామన్నారు నర్సాపూర్ ప్రజలకు ఆపద్బాంధవుడు వివిధ గ్రామాల నుండి విద్య వైద్య సమస్యల పట్ల వచ్చినవారికి తన వంతు సహాయ సహకారాలు అందించేవారు నర్సాపూర్ లో ప్రముఖ వ్యాపారవేత్తగా అందరికీ సుపరిచితుడే సమాజసేవలో పదవులు ముఖ్యం కాదని ప్రజాసేవకే తన వంతు కృషి ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉండేలా చూస్తామన్నారు అదేవిధంగా ప్రజాసేవ చేస్తున్న పార్టీ బలపితానికి కట్టుబడి కార్యకర్తల పనిచేస్తామన్నారు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా అన్నివేళలా కృషి చేస్తామన్నారు అందులో భాగంగానే రేషన్ కార్డులు ఆరోగ్యశ్రీ వృద్ధాప్య పింఛన్లు అందరికీ అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు కూత వేటకు దగ్గరగా ఉన్న రాజధాని అయిన ఇంకా అభివృద్ధికి నోచుకుని నర్సాపూర్ పట్టణం నర్సాపూర్ పట్టణం అధిక భాగం రిజర్వ్ ఫారెస్ట్ ఉన్నందున అభివృద్ధికి పెద్ద ఆటంకంగా ఉందని చెప్పవచ్చు పరిశ్రమలు లేకపోవడం భారీ వ్యాపారలు స్థిరీకరణ అవకాశాలు లేకపోవడం గత ప్రభుత్వాలు కూడా నర్సాపూర్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తెచ్చిన దాఖలాలు కరువు మున్సిపాలిటీ. ఏర్పడ్డ తర్వాత అభివృద్ధికి రూపు రేఖలుగా మారుతుంది నేటితరం రాజకీయాలు రాజకీయ నాయకులు స్వార్ధ రాజకీయాలు కాదు ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా రాజకీయాలు ప్రజా సంక్షేమానికి గ్రామాల అభివృద్ధికి సేవకు పాటుపడేలా పనిచేయాలన్న ప్రజానేత. రాష్ట్ర నాయకులకు స్థానిక నేతలకు నరసాపూర్ ప్రజలకు పరిచయం అక్కర్లేని సుపరిచితుడు శ్రీధర్ గుప్తా ఆధ్యాత్మిక సేవలో ఆయనది ప్రత్యేకముద్ర ప్రతి సంవత్సరం చండీయాగం ప్రత్యేక పూజలు వివిధ భక్త కార్యక్రమాలు చేపడతామన్నారు ఇటీవల నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు

## సినిమా టికెట్ ధరలు సామాన్యుడిపై మరో భారం



**సత్తుపల్లి జనవరి 10 న్యూస్:**సినిమా అనేది సామాన్య ప్రజల జీవితంలో భాగమైన వినోదం. కానీ నేటి పరిస్థితుల్లో సినిమా థియేటర్‌కు వెళ్లడం ఒక ఆర్థిక సవాలుగా మారింది. మల్టీప్లెక్స్‌లలో పెరిగిపోయిన టికెట్ ధరలు సామాన్యుడి జేబును ఖాళీ చేస్తున్నాయి. వినోదం కోసం వెళ్లిన ప్రేక్షకుడు దోపిడీకి గురవుతున్నాడన్న భావన ప్రజల్లో బలంగా నెలకొంది.రూ.300 నుంచి రూ.500 వరకు టికెట్ ధరలు వసూలు చేయడం సాధారణమైపోయింది. దీనికి తోడు థియేటర్లలో ఆహార పదార్థాల ధరలు మరింత షాక్ ఇస్తున్నాయి. ఒక కుటుంబం కలిసి సినిమా చూడాలంటే కనీసం వెయ్యి రూపాయల ఖర్చు తప్పడం లేదు. ఈ పరిస్థితుల్లో మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజలు థియేటర్లకు వెళ్లడం మానేస్తున్నారు.ఇది కేవలం ప్రేక్షకుల సమస్య మాత్రమే కాదు. దీని ప్రభావం సినీ పరిశ్రమపైనా పడుతోంది. థియేటర్లు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. చిన్న, మధ్యస్థాయి సినిమాలు ప్రేక్షకుల దృష్టికి కూడా రాకుండా పోతున్నాయి. చివరికి భారీ బడ్జెట్ సినిమాలకే ప్రమాదం పొంచి ఉంది. ప్రేక్షకుడిని దూరం చేస్తూ పరిశ్రమ ఎలా బతుకుతుంది అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది.ఇంతటి పరిస్థితి ఉన్నప్పటికీ ప్రభుత్వం మౌనంగా ఉండటం ఆశ్చర్యం కలిగిస్తోంది. ప్రజలపై ప్రత్యక్షంగా ప్రభావం చూపుతున్న ఈ సమస్యపై ఎందుకు స్పందించడంలేదు? ధరల నియంత్రణ అనేది ప్రభుత్వ బాధ్యత కాదా? నిత్యావసర వస్తువులకే కాదు, ప్రజల సాంస్కృతిక హక్కుల పరిరక్షణ కూడా పాలకుల కర్తవ్యమే.ప్రభుత్వం తక్షణమే సినిమా టికెట్ ధరలకు గరిష్ఠ పరిమితిని నిర్ణయించాలి. సాధారణ సినిమాలకు సరసమైన ధరలు ఖరారు చేయాలి. ప్రత్యేక సాంకేతికత ఉన్న సినిమాల పేరుతో జరుగుతున్న అధిక వసూళ్లకు అడ్డుకట్ట వేయాలి. థియేటర్లలో ఆహార పదార్థాల ధరలపైనా నియంత్రణ అవసరం.ప్రజలు ఇప్పటికే అసంతృప్తితో ఉన్నారు. ఈ ఆగ్రహం రేపు ఉద్యమంగా మారినా ఆశ్చర్యం లేదు. వినోదం కూడా ప్రజల హక్కే అన్న సత్యాన్ని ప్రభుత్వం గుర్తించాల్సిన సమయం వచ్చింది. సినిమా టికెట్ ధరల దోపిడీకి తక్షణమే బ్రేక్ చేయాలని అన్నారు.